# సత్యదేవ దీక్షా పూజా విధానము



## శ్రీవీరవేంకటసత్యనారాయణస్వామివారి దేవస్థానం

ఎ. అన్నవరం, కాకినాడ జిల్లా

**శ్రీసత్యదేవాయనమః**

తెలుగునేల నందలి ప్రధాన పుణ్యక్షేత్రములలోఅన్నవరం ప్రధానమైనది. ఈ క్షేత్రమునందలి ప్రధానదైవము **శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారు.** సంప్రదయాబద్ధమైన నియమ నిబంధనలతో 27 రోజుల దీక్ష వహించి, వ్రతమాచరించుకొను భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుటయేగాక ఉద్యోగ, వ్యాపారాభివృద్ధిని పొంది. పుత్రపౌత్రాభివృద్ధిని పొందుటకు సందేహాము లేదు. ఇట్టి దీక్షను నియమ నిబంధనలతో శ్రీ అన్నవరం దేవస్థానం వారు నిర్వహించుచున్నారు. దీక్షకు సంబంధించి వివరములు ఇందు పొందుపరచడమైనది. ఈ దీక్షను సంవత్సరములో ఏ మాస మందైననూ ఆచరించవచ్చును. అందునా కార్తీక మాసము విశేష ఫలదాయకము. శ్రీ స్వామి వారి జన్మనక్షత్రము మఖ నక్షత్రం నుండి తిరిగి మఖ నక్షత్రం వరకు 27 రోజుల దీక్ష చేయవచ్చును. స్త్రీలు మఖ నక్షత్రం సమాప్తి అగునట్లు

18 రోజుల దీక్షను చేయవచ్చును. దీక్ష ముగించుకున్న భక్తులు గిరి ప్రదక్షిణ చేసి (సుమారు ఆరు కిలో మీటర్లు) శ్రీ స్వామి వారి సన్నిధిని దీక్షా విరమణ చేసి వ్రతమాచరించవలెను.

ఈ దీక్షను స్త్రీ, పురుష, జాతి మత బేధము లేకుండా అందరూ ఆచరించవచ్చును.

## నియమావళి

1. ప్రతీరోజు తె॥ఝామున 5 గం॥ల లోపే నిద్రనుండి మేల్కొనవలెను
2. సూర్యోదయము, సూర్యాస్తమయమునకు ముందు విధిగా చన్నీటి తో తల స్నానము చేయవలెను
3. దీక్షాకాలమందు ప్రతివారిని సత్యదేవ స్వరూపులుగా భావించవలెను
4. దీక్ష తీసుకొన్న మగవారిని **"సత్యదేవ"** అనియు ఆడవారిని **"సత్య"** అని సంభోదించవలెను.

5. దీక్షా సమయములో **"పసుపురంగు"** వస్త్రములు, శ్రీస్వామివారి లాకెట్‌తో ఉన్న తులసి మాల ధరించవలెను.

6. సత్యదేవులు విధిగా విభూది / నిలువు నామం ధరించి, కుంకుమ బొట్టు ఎల్లవేళల ఉండునట్లు చూచుకొనవలెను.

7. సత్యదేవులు ఎల్లవేళలందు **"శ్రీసత్యదేవాయనమః"** అని మనస్సునందు సత్యాష్టాక్షరీ మంత్రమును జపించుచునే యుండవలెను. ఎల్లవేళలయందు సత్యదేవునిపై మనస్సు లగ్నము చేసుకొని యుండవలెను.

8. మాలను ధరించినవారు మాలను సాధ్యమైనంతవరకు నేలకు తగలకుండా చూడవలెను. మాలను బయటకు తీయరాదు. మాలను ధరించినప్పటి నుండి మాల విసర్జించే వరకు మధ్యకాలమును దీక్షా కాలముగా గుర్తింపవలెను.

9. దీక్షా కాలమందు ఒకపూట మాత్రమే భోజనం చేయవలెను.

ఉదయం, సాయంకాలం వేళలో అల్పాహారము స్వీకరించవచ్చును. ఉల్లి, వెల్లుల్లి, మసాలాదినుసులు, మాంసాహారము వాడరాదు.

10. తాంబూలము, కిళ్ళీలు సేవించరాదు.

11. సత్యదేవులు తమ పనులు తామే స్వయముగా చేసుకోవలెను. శుచిగా స్నానముచేసిన వ్యక్తి వండిన ఆహారమునే భుజించవలెను.

12. దీక్షాదారులు భిక్షకు పిలచిన సాధ్యమైనంత వరకు తిరస్కరించరాదు.

13. పూజా సమయమున, భిక్ష సమయమున, భజన సమయమున చొక్కాలు ధరించరాదు.

14. స్వాములు అధిక ప్రసంగములు, కోపముతో కూడిన మాటలు, వాదనలు చేయరాదు. తక్కువగా మాట్లాడుట ఉత్తమము. మాటలతో గాని, చేతలతోగాని ఇతరులకు కష్టము, బాధ కలిగించరాదు.

15. బ్రహ్మచర్యమును త్రికరణశుద్ధిగా పాటించవలెను. మంచము మీద, పరుపుల మీద కూర్చొనరాదు. నిద్రించరాదు. దిండువాడరాదు.

16. నేలపైన చాపగాని, క్రొత్త దుప్పటిగాని పరచుకొని నిద్రించవలెను.

17. దీక్షా సమయములో పొగత్రాగుట, మధ్యము సేవించుట, జూదమాడుట, క్షౌరము చేయించుకొనుట, గోళ్ళు తీసుకొనుట, పాదరక్షలు ధరించుట మొదలైనవి చేయరాదు.

18. దీక్షా సమయములో విందులు, వినోదములకు, సినిమాలకు వెళ్ళరాదు.

19. జాతాశౌచ, మృతా శౌచములలో ఉన్న వారు, మధ్యలో అవాంతరము వచ్చినవారు దీక్ష ధరించరాదు.

20. తోటి స్వాములు, గురుస్వామిని సత్యదేవునిగా భావింపవలెను. వారిని గౌరవించిపూజింపవలెను. గురుస్వాముల మాటలను ఆజ్ఞలను విధిగా మిక్కిలి భక్తి శ్రద్ధలతో పాటించవలెను.

21. ఏ సమయమందైనను విధిగా సత్యమునే పలకవలెను.

22. ఉదయం, సాయంత్రం శ్రీస్వామివారిని భక్తితో పూజింపవలెను. మాలాధారణము తల్లిగాని, తండ్రిగాని, స్త్రీలకు భర్తగాని చేయవచ్చును. వీలులేనిచో సమీప దేవాలయములో అచ్చట దేవుని పాదములపై యుంచి మాలను అర్చకులచే వేయించు కొనవచ్చును.

23. మాలాధారణము సమీప ఆలయమునకు వెళ్ళి ధరించవలయును

24. కులాచార ప్రకారం, షోడశోపచార, పంచోపచార పూజ విధానం పాటించవచ్చును.

మాలాధారణ సమయమందు ఈ దిగువ మంత్రమును ఉచ్చరించి ధరింపవలెను.

**మాలాధారణ మంత్రము :**

సత్యనారాయణం, దేవం, వందేహం కామదం ప్రభుం
లీలయా వితతం విశ్వం యేనతస్మైనమో నమః ॥

## పూజా సామాగ్రి :

1. పసుపు
2. కుంకుమ
3. విభూతి
4. శ్రీసత్యదేవుని ఫోటో
5. ఎత్తు పీట (దేవుని ఉంచుటకు)
6. పీటపై క్రొత్త వస్త్రము
7. దీపారాధన కుందె
8. ఆవునెయ్యి (లేక)
   నువ్వుల నూనె దీపారాధనకు ఉపయోగించవలెను
9. దీక్షా వస్త్రములు (పసుపురంగు)
10. రుద్రాక్షమాల (తులసి)
11. అగరబత్తులు
12. హారతికర్పూరం
13. పుష్పములు
14. నివేదనకు ఫలములు (లేక) పాలు (లేక) గోధుమనూక పంచదారతో చేసిన పొడి ప్రసాదం

## దీక్షాముడి

దీక్ష విరమణ రోజున పసుపు, కుంకుమ, బియ్యం, కొబ్బరి బోండము, యధాశక్తి దక్షిణ, పసుపురంగు సంచిలో ఉంచి మూటగట్టి తలపై ఉంచుకొనవలెను. సత్యదేవ నామస్మరణము చేయుచు శ్రీసత్యదేవుని సన్నిధికి చేరి అన్నవరం నందలి తొలిపావంచాల నుండి బయలు దేరి శ్రీస్వామివారి కొండ చుట్టూ ప్రదక్షిణ చేసి (సుమారు 6 కి॥మి) దీక్షాముడిని స్వామివారికి చూపించి, తదనంతరం దీక్ష ముడిని అర్చకులు స్వామిద్వారా కొబ్బరికాయను హోమగుండం నందు అర్పించి దీక్షా విరమణ చేయవలెను.

## గణపతి ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే

శ్రీమహాగణాధిపతయే నమః

## నిత్యపూజా విధానము

మొదటిగా నేలపై తమలపాకు / ప్లేటు పెట్టుకొని దానిపై దీపపు కుందె ఉంచవలెను మూడు వత్తులు వేసి నెయ్యి / నువ్వుల నూనెతో దీపారాధన చేయవలెను. దీపమునకు కుంకుమతో 3 బొట్టు పెట్టవలెను. దీపం మొదట్లో పువ్వులను సమర్పించవలెను.

**శ్లో: దీపంజ్యోతి పరబ్రహ్మ దీపం సర్వ తమోపహమ్**
**దీపేన సాధ్యతే సర్వం సంధ్యాదీపం నమోస్తుతే ॥**

తదుపరి దీపానికి చక్కర గాని, పటికబెల్లం గాని, బెల్లం ముక్క గాని నైవేధ్యంగా పెట్టవలెను. ఉద్దరిణితో నీళ్ళు తీసుకొని కుడిచేతిలో వేసుకొని శిరస్సుపై 3 సార్లు చల్లుకొనవలెను.

ఆచమ్య, ఓం కేశవాయనమ: ఓం నారాయణాయ నమ: ఓం మాధవాయ నమ: **(అని ఉద్దరిణితో నీళ్ళు తీసుకొని కుడిచేతిలో వేసుకొని 3 సార్లు నీళ్ళు త్రాగవలెను) నాల్గవ సారి చేయి కడుగుకొనవలెను.**

ఓం గోవిందాయనమః
ఓం విష్ణవే నమః
ఓం మధుసూదనాయ నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం వామనాయ నమః
ఓం శ్రీధరాయ నమః
ఓం హృషికేశాయ నమః
ఓం పద్మనాభాయ నమః
ఓం దామోదరాయ నమః
ఓం సంకర్షణాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం ప్రద్యుమ్నాయ నమః
ఓం అనిరుద్ధాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం అధోక్షజాయ నమః
ఓం నారసింహాయ నమః
ఓం అచ్యుతాయ నమః
ఓం జనార్దనాయ నమః
ఓం ఉపేంద్రాయ నమః
ఓం హరయే నమః
ఓం శ్రీకృష్ణాయ నమః

ప్రాణనాయమ్య అని కుడి చేతితో ముక్కు పట్టుకొని కుడిముక్కు నుండి గాలి పీల్చి, ఎడమముక్కు నుండి గాలి విడువవలెను.

**ఈ విధముగా మూడు పర్యాయములు చేయవలెను**

ఉత్తిష్ఠంతు భూతపిశాచా, ఏతేభూమి భారకాః ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే అంగుళ్యాగ్రైః నాసాగ్రం సంపీడ్యం పాపనాశనం

మమ ఉపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే, శ్రీమహావిష్ణోరాజ్ఞయా, ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణ ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే ఆస్మిన్,వర్తమాన, వ్యావహారిక, చాంద్రమానేన...... సంవత్సరే......... ఆయనే..... ఋతౌ......మాసే......పక్షే.....తిథౌ...........వాసరే శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణ, ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్గోత్రః నామధేయః....ధర్మపత్నీ సమేతోహం (పెండ్లి అయినవారు) గోత్రము చెప్పుకోవలెను. నామధేయః (పేరు) చెప్పుకొనవలెను.

మమ ఆరోగ్య, విద్యా, ఉద్యోగ, వ్యవసాయ, వ్యాపార అభివృద్ధి సిధ్యర్థం

సత్యదేవ పూజాం కరిష్యే

## ధ్యాన శ్లోకం

శ్లో : సత్యనారాయణం దేవం వందేహం కామదం ప్రభుం
లీలయా వితతం విశ్వం యేనతస్మైనమో నమః ॥

**( సత్యదేవునికి మనస్సులో తలచుకొని నమస్కారం చేయవలెను)**

సత్యనారాయణస్వామినే నమః ధ్యాయామి, ఆవాహయామి, సింహాసనం సమర్పయామి **(అని పుష్పాలు వేయవలెను)**

పాద్యం, అర్ఘ్యం, ఆచమనీయం, స్నానం సమర్పయామి అని నీళ్ళు స్వామివారి ఫోటో మీద చల్లవలెను.

వస్త్రం, ఉపవీతం, గంధం, పుష్పం సమర్పయామి అనుచూ పువ్వులు వేయవలెను

ఆద్యాది మహాలక్ష్మి సమేత శ్రీవీరవేంకట సత్యనారాయణస్వామినే నమః పుష్పాణి పూజయామి

**అష్టోత్తర శతనామములు చదివి పూజచేయవలెను**

## అష్టోత్తర శతనామ పూజ

ఓం సత్యదేవాయనమః
ఓం సత్యాత్మనే నమః
ఓం సత్య భూతాయ నమః
ఓం సత్య పురుషాయ నమః
ఓం సత్య నాధాయ నమః
ఓం సత్య సాక్షిణే నమః
ఓం సత్య యోగాయ నమః
ఓం సత్య జ్ఞానాయ నమః
ఓం సత్య జ్ఞాన ప్రియాయ నమః
ఓం సత్య నిధయే నమః
ఓం సత్య సంభవాయ నమః
ఓం సత్య ప్రభవే నమః

ఓం సత్యేశ్వరాయ నమః
ఓం సత్య కర్మిణే నమః
ఓం సత్య పవిత్రాయ నమః
ఓం సత్య మంగళాయ నమః
ఓం సత్య గర్భాయ నమః
ఓం సత్య ప్రజాపతయే నమః
ఓం సత్య విక్రమాయ నమః
ఓం సత్య శుద్ధాయ నమః
ఓం సత్యాచ్యుతాయ నమః
ఓం సత్య వీరాయ నమః
ఓం సత్య బోధాయ నమః
ఓం సత్య ధర్మాయ నమః

ఓం సత్యాగ్రజాయ నమః
ఓం సత్య సంతుష్టాయ నమః
ఓం సత్య వరాహాయ నమః
ఓం సత్య పరాయణాయ నమః
ఓం సత్య పూర్ణాయ నమః
ఓం సత్య పదాయ నమః
ఓం సత్య శాశ్వతాయ నమః
ఓం సత్య ప్రవర్ధనాయ నమః
ఓం సత్య విభవే నమః
ఓం సత్య జ్యేష్ఠాయ నమః
ఓం సత్య శ్రేష్ఠాయ నమః
ఓం సత్య విక్రమిణే నమః

ఓం సత్య ధన్వినే నమః
ఓం సత్య మేధాయ నమః
ఓం సత్యాధీశాయ నమః
ఓం సత్య క్రతవేనమః
ఓం సత్య కాలాయ నమః
ఓం సత్య వత్సలాయ నమః
ఓం సత్య వసవే నమః
ఓం సత్య మోఘాయ నమః
ఓం సత్య రుద్రాయ నమః
ఓం సత్య బ్రహ్మణేనమః
ఓం సత్యామృతాయ నమః
ఓం సత్య వేదాంగాయ నమః
ఓం సత్య చతురాత్మనే నమః
ఓం సత్య భోక్త్రే నమః

ఓం సత్య శుచయే నమః
ఓం సత్యార్చితాయ నమః
ఓం సత్యేంద్రాయ నమః
ఓం సత్యసంగరాయ నమః
ఓం సత్య స్వర్ణాయ నమః
ఓం సత్య నియమాయ నమః
ఓం సత్య పీయూషాయ నమః
ఓం సత్య మాయాయ నమః
ఓం సత్య మోహాయ నమః
ఓం సత్య సురానందాయ నమః
ఓం సత్య సాగరాయ నమః
ఓం సత్యాయుధాయ నమః
ఓం సత్య తపసే నమః
ఓం సత్య సింహాయ నమః

ఓం సత్య మృగాయ నమః
ఓం సత్య లోకపాలకాయ నమః
ఓం సత్య స్థిరాయ నమః
ఓం సత్యౌషదాయ నమః
ఓం సత్య దిక్పాలకాయ నమః
ఓం సత్య ధనుర్ధరాయ నమః
ఓం సత్యాంబుజాయ నమః
ఓం సత్య వాక్యాయ నమః
ఓం సత్య గురవే నమః
ఓం సత్య న్యాయాయ నమః
ఓం సత్య సాక్షిణే నమః
ఓం సత్య సంవృతాయ నమః
ఓం సత్య సంప్రదాయాయ నమః
ఓం సత్యవహ్నయే నమః

ఓం సత్య వాయవే నమః
ఓం సత్య శిఖరాయ నమః
ఓం సత్యానందాయ నమః
ఓం సత్యాధిరాజాయ నమః
ఓం సత్య శ్రీపాదాయ నమః
ఓం సత్య గుహ్యాయ నమః
ఓం సత్య ధరాయ నమః
ఓం సత్య హృదయాయ నమః
ఓం సత్య కమలాయ నమః
ఓం సత్య హస్తాయ నమః
ఓం సత్య నాళాయ నమః
ఓం సత్య బాహవే నమః
ఓం సత్య ముఖాయ నమః
ఓం సత్య జిహ్వాయ నమః
ఓం సత్య దంష్ట్రాయ నమః
ఓం సత్య నాసికాయ నమః
ఓం సత్య శ్రోత్రాయ నమః
ఓం సత్య చక్షుషే నమః
ఓం సత్య శిరసే నమః
ఓం సత్య మకుటాయ నమః
ఓం సత్యాంబరాయ నమః
ఓం సత్యాభరణాయ నమః
ఓం సత్యాయుధాయ నమః
ఓం సత్య శ్రీవల్లభాయ నమః
ఓం సత్య గుప్తాయ నమః
ఓం సత్య పుష్కరాయ నమః
ఓం సత్య దృఢాయ నమః
ఓం సత్య భామారతాయ నమః
ఓం సత్య గ్రహరూపిణే నమః
ఓం సత్య ప్రహరణాయుధాయ నమః
ఓం సత్యనారాయణాయ నమః

## లక్ష్మీ ద్వాదశ నామావళి

| | | |
|---|---|---|
| ఓం శ్రీ దేవ్యైనమః | ఓం విష్ణుపత్న్యైనమః | ఓం శార్ఙ్గణ్యైనమః |
| ఓం అమృతోద్భవాయ నమ : | ఓం వైష్ణవ్యైనమః | ఓం దేవ దేవ్యైనమః |
| ఓం కమలాయైనమః | ఓం వరారోహాయైనమః | ఓం లక్ష్మైనమః |
| ఓం లోక సౌందర్యైనమః | ఓం హరివల్లభాయైనమః | ఓం హరిప్రియాయైనమః |

## శివ ద్వాదశ నామావళి

| | | |
|---|---|---|
| ఓం మహాదేవాయ నమః | ఓం కృత్తివాసాయ నమః | ఓం ఈశ్వరాయనమః |
| ఓం మహేశ్వరాయ నమః | ఓం కామాంగనాశనాయ నమః | ఓం పార్వతిపతయేనమః |
| ఓం శంకరాయ నమః | ఓం దేవదేవేశాయ నమః | ఓం రుద్రాయనమః |
| ఓం వృషభ ధ్వజాయ నమః | ఓం శ్రీ కంఠాయ నమః | ఓం శివాయనమః |

మహాలక్ష్మి సమేత శ్రీవీరవేంకటసత్యనారాయణస్వామినే నమః
యధాశక్తి పూజాం సమర్పయామి

**అగరవత్తులు వెలిగించవలెను**

**దీపానికి నమస్కారం చేయవలెను**

**స్వామివారి వద్ద నీళ్ళు వదలవలెను**

పాలు గాని, పళ్ళు గాని, కొబ్బరి చెక్కలు గాని, ప్రసాదం గాని నివేదన చేయవలెను.

పుండరీకాక్ష పుండరీకాక్షాయనమః అనుకొనుచు

పదార్థములపై నీళ్ళు చల్లవలెను

ఆద్యాది మహాలక్ష్మి సమేత శ్రీవీరవేంకటసత్యనారాయణస్వామినే నమః

నైవేద్యం సమర్పయామి

**పదార్థములపై నుండి 5 పర్యాయములు చేయి చూపవలెను.**

ప్రాణాయనమః అపానాయనమః వ్యానాయనమః ఉదానాయనమః సమానాయనమః

**అని నీళ్ళు పళ్ళెములో వదలవలెను**

స్వామివారి వద్ద పుష్పం ఉంచవలెను

**కర్పూరం వెలిగించి హారతి చూపవలెను**

సత్యాయ సత్యరూపాయ - సత్యానంద స్వరూపిణీ
హరిహర స్వరూపాయ - సత్యదేవాయ మంగళం!!

**అంటూ హారతి ఇచ్చి ఒక నీటి చుక్క క్రింద వదలవలెను**

**హారతి కళ్ళకు అద్దుకోవలెను**

**పుష్పములు చేతితో పట్టుకొని పైకి లేచి నిలబడి నమస్కారం చేయుచూ ఈ క్రింది మంత్రం చెప్పవలెను**

నమస్తే నమస్తే నమో సత్యదేవ - నమస్తే నమస్తే దయాక్షీర సింధో
నమస్తే నమస్తే ప్రసన్నైక బంధో - నమస్తే నమస్తే నమో వాసుదేవ

మంత్ర పుష్పం సమర్పయామి అని చేతిలో ఉన్న పుష్పములు దేవునిపై వేయవలెను.

కుడి చేతివైపుగా మూడు సార్లు ప్రదక్షిణ చేయవలెను

తల వంచి నమస్కారం చేయవలెను. లెంపలు వాయించుకొనవలెను

ఒక నీటి చుక్క దేవుని పాదములు చెంత ఒదిలి పూజ చేసిన పుష్పమును కండ్లకు అద్దుకొని మగవారు కుడి చెవిలోను, ఆడవారు తలలోను పెట్టుకోవలెను.

తదుపరి శరణు ఘోష చెప్పుకోవలెను

## సత్యదేవుని శరణుగోష

శ్రీసత్యదేవనే **శరణు సత్యదేవ**
సత్యాత్మనే **శరణు సత్యదేవ**
సత్యసాక్షినే **శరణు సత్యదేవ**
సత్య విభవనే **శరణు సత్యదేవ**
రత్నగిరివాసినే **శరణు సత్యదేవ**
బ్రహ్మరూపనే **శరణు సత్యదేవ**
విష్ణురూపనే **శరణు సత్యదేవ**
రుద్రరూపనే **శరణు సత్యదేవ**
అభిషేకప్రియనే **శరణు సత్యదేవ**
క్షీరాభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**
దది అభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**

ఆజ్య అభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**
మధు అభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**
శర్కర అభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**
ఇక్షురస అభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**
గంధాభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**
ఆమ్లరస అభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**
విభూది అభిషేక ప్రియనే **శరణు సత్యదేవ**
నిత్యాన్నదాన ప్రియనే **శరణు సత్యదేవ**
వ్రతరూపిణే **శరణు సత్యదేవ**
వ్రతాధిపనే **శరణు సత్యదేవ**
సకల గ్రహరూపనే **శరణు సత్యదేవ**

సకలదేవతా రూపనే **శరణు సత్యదేవ**
సత్యనిధినే **శరణు సత్యదేవ**
సత్యకర్మినే **శరణు సత్యదేవ**
సత్య ధన్వినే **శరణు సత్యదేవ**
వీర పూర్వనామనే **శరణు సత్యదేవ**
వేంకట పూర్వనామనే **శరణు సత్యదేవ**
సత్య వతినాధనే **శరణు సత్యదేవ**
సత్య శిరసినే **శరణు సత్యదేవ**
సత్య వరదనే **శరణు సత్యదేవ**
సత్యానందినే **శరణు సత్యదేవ**
సత్య ధన్వినే **శరణు సత్యదేవ**
సత్య గురునే **శరణు సత్యదేవ**
సత్య శ్రోత్రినే **శరణు సత్యదేవ**

పంపాహృదయవాసినే **శరణు సత్యదేవ**
మంత్రాధీనినే **శరణు సత్యదేవ**
యంత్రవాసినే **శరణు సత్యదేవ**
పాపహారినే **శరణు సత్యదేవ**
క్షీరాబ్ధివాసినే **శరణు సత్యదేవ**
సత్యవీరాయనే **శరణు సత్యదేవ**
పంపాతీర వాసినే **శరణు సత్యదేవ**
అన్నవరపుర వాసినే **శరణు సత్యదేవ**
రామ రక్షిత గిరివాసినే **శరణు సత్యదేవ**
దుర్గాసేవితపాదనే **శరణు సత్యదేవ**
నిజభక్తసేవితపాదనే **శరణు సత్యదేవ**
దీక్షాప్రియనే **శరణు సత్యదేవ**

శాంతరూపనే **శరణు సత్యదేవ**
భుజగ శయనే **శరణు సత్యదేవ**
పద్మనాభనే **శరణు సత్యదేవ**
లక్ష్మీకాంతనే **శరణు సత్యదేవ**
పంచాయతన వాసినే **శరణు సత్యదేవ**
సత్యప్రియనే **శరణు సత్యదేవ**
సత్యధర్మశాసనే **శరణు సత్యదేవ**